ప్రజాశక్తి
గురువారం 2 జనవరి 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

# వేడుకల వేళ.. మృత్యు హేల

- నూతన సంవత్సరం తొలిరోజు రక్తసిక్తమైన రహదారులు
- వేర్వేరు రోడ్డుప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం



రాంబాబు (ఫైల్), గోపి (ఫైల్)

**ప్రజలంతా నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటున్న వేళ బాపట్ల జిల్లాలో రోడ్లు పలు చోట్ల రక్తసిక్తమయ్యాయి. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డుప్రమాదాల్లో ఐదుగురు మృత్యువాతపడ్డారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.**

**ప్రజాశక్తి-మార్టూరు రూరల్, బాపట్ల జిల్లా**

నూతన సంవత్సర వేడుకలు ప్రతి సంవత్సరం లాగే బంధువుల మధ్య చర్చి ఆవరణలో జరుపుకుందామని ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు నాలుగు బైక్‌లపై వెళుతున్నారు. ఈ క్రమంలో ఒక బైక్ ముందు వెళుతున్న లారీ అకస్మాత్తుగా ఎటువంటి సిగ్నల్ లేకుండా వీరు వెళుతున్న మార్గంలోకి రావడంతో బైక్ అదుపుతప్పి లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న తోడలుళ్లు ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఓ మహిళ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మార్టూరు కి సమీపంలోని రాజుపాలెం - తాతపూడి గ్రామాల మధ్య జాతీయరహదారిపై బుధవారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా కథనం ప్రకారం.. విజయవాడ వాంబే కాలనీకి చెందిన కొల్లు రాంబాబు(32), పల్లపు గోపి(30) తోడల్లుళ్లు. వీరు తాపీ మేస్త్రీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరి కుటుంబాలు నూతన సంవత్సరం తొలి రోజు అద్దంకి మండలం, ధర్మవరం గ్రామంలోని చర్చిలో నిర్వహించే ప్రార్థనలకు ప్రతి సంవత్సరం హాజరవుతుంటారు. ఈ నేపథ్యంలో ఆరు నెలల క్రితమే వివాహం జరిగిన నూతన దంపతులు కొల్లు రాంబాబు, ఉమా, మరిది పల్లపు గోపితో కలిసి ▶ 3లో

# ఎరువే బరువై..

- ధరలు పెంచేసిన రసాయన ఎరువుల కంపెనీలు
- బస్తాపై రూ.100 నుంచి రూ.200 వరకు పెంపు
- అన్నదాతల ఆందోళన



**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

ఒక వైపు అధిక వర్షాలు, మరో వైపు వర్షాభావ పరిస్థితులతో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ఎరువుల ధరలు పెంచడం పట్ల అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు సప్లయ్ ప్లాన్ ప్రకారం జిల్లాకు ఎరువులు కూడా రావడం లేదు. ఉమ్మడి జిల్లాలో ఏటా దాదాపు 4.50 లక్షల టన్నుల రసాయన ఎరువులు వినియోగిస్తున్నారు. 50 కిలోల ఎరువు బస్తాపై కనిష్టంగా రూ.100 నుంచి రూ.200 వరకు పెంచింది. 20 బస్తాలైతే ఒక టన్ను. ఈలెక్కన టన్నుపై గరిష్టంగా రూ.2 వేలు పెరిగింది. త్వరలో డీఏపీ ధర కూడా భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎరువుల కంపెనీలు ధరలను అడ్డగోలుగా పెంచుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**పెరిగిన రసాయన ఎరువుల ధరల వివరాలు..**

| ఎరువు | పాత ధర రూ. | కొత్త ధర రూ. |
|---|---|---|
| 28-28-0 | 1680 | 1800 |
| 14-35-14 | 1680 | 1800 |
| 20-20-0-13 | 1100 | 1300 |
| 10-26-26 | 1370 | 1470 |
| 16-20-0-13 | 1150 | 1250 |

**పెరుగుతున్న వినియోగం..**

జిల్లాలో ఖరీఫ్‌లో 3.70 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. అలాగే ప్రస్తుతం రబీ 3.92 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కానున్నాయి. మిర్చి, పత్తికి పెద్ద ఎత్తున కాంప్లెక్స్ ఎరువులు, డీఏపీ వినియోగిస్తున్నారు. రబీలో వర్షాధారం కింద సాగు చేస్తున్న శనగ, జొన్న, నీటి సదుపాయం కింద సాగు చేస్తున్న వరి, వేరుశనగ, మినుము పంటలతో పాటు కూరగాయల సాగు వల్ల రసాయన ఎరువుల వినియోగం పెరిగింది. రైతులు ఎక్కువగా ఉపయోగించే 28-28-0, 14-35-14, 20-20-0-13, 16-20-0-13, 10-26-26 ఎరువుల ధరలే పెరగడం వల్ల ఒక్కో రైతుపై రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు భారం పడుతోంది. కొన్ని ఎరువుల ధరలు పెరగక పోయినా ప్రైవేట్ డీలర్లు పెరిగాయని ప్రచారం చేస్తూ అధిక ధరలకు ▶ 2లో



సంతనూతలపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

## దేశ సమైక్యతను కాపాడుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు ▶ 3లో



కేక్ కట్ చేస్తున్న బూచేపల్లి

## వైసీపీ కార్యాలయంలో నూతన వేడుకలు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో వైసిపి జిల్లా అధ్యక్షులు, దరిశి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి ర్జి చుండూరు రవి పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు సబర్బన్

## బొకేలు, స్వీట్లకు స్వస్తి చెప్పి..

# ప్రభుత్వాసుపత్రికి విరాళాల సేకరణ

- కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర 'నూతన' కార్యక్రమం




హుండీలో తొలి విరాళం వేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

**ప్రజాశక్తి-కనిగిరి**

కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి వినూత్నమైన, ఆదర్శనీయమైన ఆలోచనను ఆచరణలో పెట్టారు. నూతన సంవత్సరం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తన వద్దకు పూల దండలు, బొకేలు, స్వీట్స్ తీసుకురావొద్దని, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఏర్పాటుచేసిన హుండీలో తోచినంత విరాళాలు వేయాలని కోరారు. అమరావతి మైదానంలో ఏర్పాటు చేసిన ▶ 2లో

## మంత్రి స్వామికి శుభాకాంక్షలు



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బుధవారం టంగుటూరులో రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామికి రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య శుభాకాంక్షలు తెలిపారు.

- ప్రజాశక్తి, టంగుటూరు

# విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - వేటపాలెం

నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ సంస్థ నిర్వహించిన ఎడ్యుకేషనల్ ఎపి ఫణి మెరిట్ టెస్ట్‌లో మండల పరిధిలోని పందిళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శేఖర్‌రావు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులకు సోమవారం అభినంద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్‌రావు మాట్లాడుతూ 2012 నుంచి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏడు నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులను చిన్నతనం నుంచే ఆన్‌లైన్‌లో డిజిటల్ పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రిలిమ్స్ స్థాయి, మెయిన్స్ స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 29న ఆన్‌లైన్‌లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలో పందిళ్ళపల్లి హైస్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు పదిమంది, ఏడవ తరగతి విద్యార్థులు ముగ్గురు జనవరి 19న నిర్వహిస్తున్న మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించినట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు బొడ్డు రోజా రాణి, గుత్తి మోహిత్ విజయ్ కుమార్, గుత్తి శివ, కోడూరి స్వేచ్ఛామని, పేరక వెంకట నాగ గీతిక, పొగడ దండ శ్రావణి, పధివి ధనుష్ వెంకట చరణ్, సజ్జా దివ్యశ్రీ, ఉప్పల నవ్య సుధ, యడవల్లి శ్రీహర్ష మెయిన్స్‌కు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఏడో తరగతి విద్యార్థులు ఇరపని లాస్యశ్రీ, పధివి షణ్ముఖేశ్వర్, బుద్ధి శరణ్య అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖర్‌రావు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ, గ్రామస్తులు తదితరులు ఉపాధ్యాయులు అభినందించారు.



మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన విద్యార్థులు

## ఎరువే బరువై..

(మొదటిపేజీ తరువాయి)

విక్రయిస్తున్నారు.

**ఎరువుల భారం పెరిగిపోతోంది**

**గొంగటి పుల్లారెడ్డి, రైతు, సాయిబాబా నగర్**



ప్రస్తుతం ఖరీఫ్ సాగు చేసిన పత్తి, కంది పంటలతో పాటు రబీలో సాగు చేసిన జొన్న, పొగాకు పంటలు ఉన్నాయి. ఎకరాకు 4 బస్తాల ప్రకారం ఎరువులు వినియోగిస్తాం. ఎరువుల ధరలు పెరిగిపోవడం వల్ల ఏడాదికి రూ.40 వేల వరకు భారం పడుతోంది.ఇప్పటికే ఎరువుల ధరలు ఆందోళన కలిగిస్తుండగా తాజాగా పెంచడం తగదు.

**పెట్టుబడులు పెరిగాయి**

**తిరుపతి నాయక్, రైతు,**



రసాయన ఎరువుల ధరలు ఇష్టాను సారంగా పెంచు తుండడంతో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. అసలే వాతావరణ అననుకూల పరిస్థితులు ఒకవైపు, తెగుళ్ల మరోవైపు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరుస్తున్న నేపథ్యంలో పెరుగుతున్న ఎరువుల ధరలు మరింత ఇబ్బందిగా మారాయి. పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

**ధరలు పెరగకుండా నియంత్రించాలి**

**దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి,**

**రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**



ఎరువుల కంపెనీలు వారి ఇష్టానుసారంగా ఎరువుల ధరలను పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నియంత్రించాలి. లేకుంటే ఎరువుల ధరలు రైతులకు భారంగా మారనున్నాయి. పెరుగ ుతున్న ధరలతో రైతాంగం వ్యవసాయం చేయడమే గగనంగా మారుతోంది. ధరలను నియ ంత్రించి రైతాంగాన్ని ఆదుకోవాలి.

## ప్రభుత్వాసుపత్రికి విరాళాల సేకరణ

(మొదటిపేజీ తరువాయి)

ఈ హుండీలో మొదటగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రూ.50 వేలు విరాళంగా వేశారు. శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారు ఎవరికి తోచినంత విరాళం.. హుండీలో వేసి.. ఉగ్రనరసింహారెడ్డి చేపట్టిన కార్యక్రమానికి బాసటగా నిలిచారు. శుభాకాంక్షలు తెలిపేం దుకు క్యూ కట్టిన నేతలు, అభిమా నులు, అధికారులుతో అమరావతి మైదానం కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో టిడిపి కనిగిరి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీని వాసులురెడ్డి, పట్టణ యూత్ అధ్య క్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచురెడ్డి, నారపరెడ్డి శ్రీనివాస రెడ్డి, నారపరెడ్డి వెంకటరెడ్డి, బి సద్గురు, నుదురుపాటి సుబ్బయ్య, బాలు ఓబుల్ రెడ్డి, తమ్మినేని వెంకట్ రెడ్డి, పచ్చవ వెంకటేశ్వర్లు, తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి (క్రాంతి), నంబుల కొండయ్య, గార్లపాటి రమణయ్య, గోరంట్ల చెన్నయ్య, మన్నం సుబ్బయ్య, కందుల గురవారెడ్డి, సైకం మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# చర్చిల్లో 'నూతన' వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

చీరాల పట్టణంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణం లోని స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చ్ విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగా అలకరించారు. సాల్మన్ సెంటర్‌లోని బేర్ క్రిస్టియన్ చర్చ్ ను రంగు రంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకం అలంకరించారు. మరియమ్మ పేటలోని సెయింట్ పునీత ఆంతోని చర్చిను రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరి ంచారు. ఆనంద పేట,జయింతి పేట,హైయిర్ పేట, శంగరపేట, విఠల్ నగర్, విజిపేట,ఐక్యనగర్‌లోని ప్రార్థనా మందిరాలను ప్రత్యేకంగా అలంకరించారు. యువత డిజెలతో డాన్స్‌లు చేస్తూ సందడి చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



విద్యుత్ దీపాలతో అలంకరించిన చర్చి



సుందరంగా అలంకరించిన చర్చి

# మాగుంటకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి- ఒంగోలుకలెక్టర్

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఒంగోలు మంగమూరు లోని వద్ద శ్రీచైతన్య విద్యాసంస్థల బ్రాంచి ప్రిన్సిపల్ ఎస్‌వి. శేషయ్య, డీన్ కె. సాయిరాం , ఆర్‌ఐ అనీల్, సమన్వయకర్త జి. శ్రీనివాసరావు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎస్‌పి ఎఆర్. దామోదర్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు చెబుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపల్ శేషయ్య, డీన్ సాయిరాం

ప్రజాశక్తి
గురువారం 2 జనవరి 2025



## మంత్రి స్వామికి దామచర్ల సత్య శుభాకాంక్షలు

**ప్రజాశక్తి-టంగుటూరు**

తూర్పునాయుడుపాలెంలోని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి క్యాంపు కార్యాలయంలో నతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మారిటైం బోర్డు చైర్మెన్ దామచర్ల సత్య మంత్రి బాల వీరాంజనేయ స్వామిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి శాలువాకప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఐటిసి దగ్గర సత్య క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, శింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య, టంగుటూరు తహశీల్దార్ జి.ఆంజనేయులు, జరుగుమల్లి తహశీల్దార్ బి.జనార్ధన్, నాయకులు రామా గోపి, మక్కెన వెంకటరావు, ఈదర ప్రభాకరరావు, కారుమంచి సర్పంచి మన్నం శ్రీనివాస్, కాకుమాని శ్రీకాంత్, జరుగుమల్లి ఎంపిపి బెల్లం నిర్మల సత్యన్నారయణ, టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, టంగుటూరు టిడిపి అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, బెల్లం జయంతిబాబు, యర్రమోసు సుధాకర్ బాబు, ఏలూరి రాంబాబు, బత్తిన పూర్ణ, చదలవాడ బ్రహ్మేంద్రం, కొమ్మాలపాటి కృష్ణ, నలదల రామారావు, రావి నాగేశ్వరరావు, కొండూరి శివ కోటిరెడ్డి ఉన్నారు.

# దేశ సమైక్యతను కాపాడుకోవాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు**



కొండపిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

దేశ సమైక్యత, మతసామరస్యాన్ని కాపాడుకుందామని స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం వెల్లివిరియాలని సిపి ఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు అన్నారు. మండలంలోని పేర్నమిట్టలో కరపత్ర ప్రచారాన్ని బుధవారం ఆయన ప్రా రంభించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద శక్తులు ప్రజల హక్కుల మీద, మత విశ్వాసాల మీద, రాజ్యాంగం మీద దాడి చేస్తూ ప్రజల మనోభావాల్ని దెబ్బతీస్తున్నాయన్నారు. ప్రజలందరూ సమైక్యంగా ఈ దాడులను తిప్పి కొట్టి స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం వెల్లి విరిసే విధంగా ముందుకి నడవాలని ఆ యన కోరారు. మనమందరము భారతీయులము అనే భావ న నుంచి కులాలు, మతాలను రాజకీయాలలోకి లాగి ప్రజ ల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. మతోన్మాద శక్తుల ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ సమైక్యంగా ఉండి వారి భావజాలాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు, శాఖా కార్యదర్శి అన్ను వెంకట సుబ్బారావు, నాయకులు తుళ్లూరు సుబ్బారావు, పొత్తూరి చిన్న శేషయ్య, ఉంగరాల రామకృష్ణ, దాసరి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

**కొండపి:** కొండపి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో బుదవారం సీపీఎం నాయకులు కరపత్రం ఆవిష్కరించి ఇంటింటా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కేజీ మస్తాన్ మాట్లాడుతూ ఒకే దేశంలో ఇన్ని మతాలు పుట్టి పెరిగి విస్తరించిన వారసత్వం మరి ఎక్కడా కనిపించద న్నారు. ఇటీవల కాలంలో రాజ్యాంగ విలువలకు తూట్లు పొ డుస్తూ దేశాన్ని తిరోగమనం దిశలో నడిపించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కరును సైతం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పార్లమెంటు సాక్షిగా అమిత్ షా అవమాన పరిచే స్థాయికి దిగజారారని తెలిపారు. ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేకికి హోంమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పుకోవాలని ప్రజల ముక్తకంఠం తో డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. హిందూ, ముస్లిం ఐక్యతను బలహీన పరుస్తున్న చర్యలను ఆపాలన్నారు. అ దానిని రక్షించడానికి పెద్ద ఎత్తున బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. మేధావులు, దళితులు కలిసి కట్టుగా ఉద్యమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వందనం, ముప్పరాజు, చిన్న బ్రహ్మయ్య, ఏసుపోగు రూబెన్, రమణయ్య, జయరామ రెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో వృద్ధురాలి మృతదేహం

**అనుమానాస్పద మృతిగా కేసు నమోదు**

**ప్రజాశక్తి - బేస్తవారిపేట**


వృద్ధురాలి మృతదేహం

మండలంలోని పచ్చర్ల వెంకటాపురం గ్రామ సమీపంలోని ఓ పంట పొలంలో వృద్ధురాలు మృతదేహం పడి ఉండడం ఆ గ్రామంలో కలకలం రేపింది. బుధవారం మృతదేహానికి గుర్తించిన గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పరిశీలించగా మృతి చెందిన వృద్ధురాలు పివిపురం గ్రామానికి చెందిన మీనిగా సుబ్బ లక్ష్మమ్మ(75)గా పోలీసులు గుర్తించారు. మృతిచెందిన సుబ్బలక్ష్మమ్మ అనుమానాస్పద రీతిలో పడి ఉండడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాల తరలించారు. దర్యాప్తు అనంతరం మృతికి గల కారణాలను వెల్లడిస్తామని పోలీసులు తెలియజేశారు.

## వేధింపులు భరించలేక.. భర్తను చంపిన భార్య

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

మందు తాగి వేధిస్తున్న భర్తని భార్య హతమార్చిన సంఘటన బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం మండలం కొత్తపాలెం పంచాయితీలో జరిగింది. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా తప్పతాగి వేకువ జామున ఇంటికి వచ్చిన భర్త అమరేంద్ర (33) భార్యతో గొడవ పడ్డాడు. ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. భర్త తలపై భార్య కర్రతో గట్టిగా కొట్టడంతో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



మాట్లాడుతున్న ఏవో పావని

## పేర్నమిట్టలో 'పొలం పిలుస్తోంది'

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

మండలంలోని పేర్నమిట్ట-2, కామేపల్లివా రి పాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలు స్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయాధికారిణి పి.పా వని రైతులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం క్రింద ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించిన రైతులు తప్పని సరిగా ఈ పంట నమోదు చేయించుకుంటేనే ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలియజేశారు. ఈ-పంట నమోదుకు సంబంధించి ఈ-పంట నమోదు చేయించుకున్న రైతులు మరలా ఈ-కేవైసీ కూడా చేయించుకుంటేనే ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. రైతులు రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి త్వరితగతిన ఈ-కేవైసీ కూడా చేయించుకోవాలని కోరారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించి 19వ విడత పీఎం కిసాన్ నగదు రైతులకు జమ కావాలంటే పీఎం కిసాన్‌కి సంబంధించిన ఈకేవైసీ చేయించుకో కుండా మిగిలి ఉన్న రైతులు వెంటనే గ్రామ వ్యవసాయ సహాయకులని సంప్రదించి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. పలు రకాల బ్యాంకు స మస్యలతో పీఎం కిసాన్ నగదు రైతులు ఖాతాల్లో జమ కాకుండా ఆగిపోయి ఉన్న రైతులు వెంటనే పోస్ట్ ఆఫీస్‌లో బ్యాంక్ ఖాతాను ఓపెన్ చేసుకున్నట్లయితే పీఎం కిసాన్ నగదు రైతుల ఖాతాలలో తప్పనిసరిగా జమ అయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ విస్తరణ అధికారులు ఎస్.వెంకటరావు, కె.వి.సుబ్బారెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు జానకి, దుర్గాప్రసాద్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.


పాఠశాలలో విరిగి పడిపోయిన చెట్టు

## శ్రుతిమించిన మందుబాబుల ఆగడాలు

**పాఠశాలలో చెట్లు నరికివేత**

**- కిటికీలు, తలుపుతు పగలగొట్టిన వైనం**

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్లో మందుబాబులు ఆగడాలకు హద్దులేకుండా పోయింది. మంగళవారం రాత్రి మందుబాబులు ఆగడాలు హద్దు మీరి చివరకు పాఠశాల ముందు ఉన్న చెట్లను సైతం నరికి వేశారు. పాఠశాల ముందు ఉన్న రెండు చెట్లును పూర్తిగా విరగ్గొట్టారు. అక్కడ గ్రౌండ్లో మరో రెండు చెట్లను నరికి అక్కడే పడవేసి వెళ్లారు. బుధవారం ఉదయం ఉపాధ్యాయులు గుర్తించి చెట్లను తొలగించారు.

పాఠశాల తలుపులు, కిటికీలను కూడా మందుబాబులు పగులకొట్టారు. పాఠశాల వద్ద విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతో మందికి నీడనిచ్చే చెట్లను విరగ్గొట్టడం, నరికి వేయటంపై పాఠశాల ఉపాధ్యాయులు సీరియస్‌గా తీసుకొని ఇది ఎవరు చేశారనే దానిపై తెలుసుకునే పనిలో ఉన్నారు.


చెట్లను నరికేసిన మందుబాబులు

# వేడుకల వేళ..మృత్యు హేల..

(మొదటిపేజీ తరువాయి)

ఒక బైక్‌పైన, గోపి భార్య నాగమణి మరో బైక్‌పై తన తమ్ముడుతో కలిసి బంధువులతో ధర్మవరం వెళుతున్నారు. వీరు పల్నాడు-బాపట్ల జిల్లాల సరిహద్దు ప్రాంతమైన తాతపూడి రాజుపాలెం గ్రామాల మధ్య ముందు వెళుతున్న లారీ సర్వీస్ రోడ్డులో ఆగడానికి ఒక్కసారిగా పక్కకు తిప్పడంతో బైక్‌ని అదుపు చేయలేక బైక్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తోడల్లుళ్లు ఇద్దరూ అక్కడికక్కడే మతి చెందారు. బైక్‌పై వెనుక కూర్చున్న ఉమా తీవ్ర గాయాలకు గురై కోమాలోకి వెళ్ళింది. 108 వాహన సిబ్బంది తీవ్రంగా గాయపడిన ఉమాను ముందుగా చిలకలూరిపేట ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించారు. ఉమా పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటన స్థలానికి చేరుకున్న సీఐ మాదినేని శేషగిరిరావు మతుల వద్ద ఫోన్ నంబర్ల ఆధారంగా వీరికి ముందు బైక్‌లపై ప్రయాణిస్తున్న బంధువులకు సమాచారమివ్వడంతో వారు తిరిగి వెనక్కి వచ్చి ఇచ్చిన సమాచారంతో మతులను గుర్తించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మతదేహాలను మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**తరలివచ్చిన బంధువులు**

బొల్లాపల్లి, ధర్మవరం గ్రామాలలో ఉన్న పల్లపు గోపి బంధువులు పెద్దఎత్తున స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలివచ్చారు. మృతదేహం వద్ద వారు విలపించిన తీరు ప్రతి ఒక్కరినీ కలిచివేసింది.

**బాడుగ కారు రాకపోవడంతో..**

ధర్మవరంలో జరిగే ప్రార్థనలకు హాజరవడానికి రాంబాబు, గోపి ముందుగా స్థానికంగా ఒక బాడుగ కారుని మాట్లాడుకున్నారు. తీరా వారు బయలుదేరే సమయానికి కారు రావడం ఆలస్యమవడంతో ఎట్లయినా ప్రార్థనలకు అందుకోవాలని నాలుగు బైక్‌లపై విజయవాడ నుండి ధర్మవరం వెళుతూ మార్టూరు వద్ద రోడ్డు ప్రమాదంలో మతి చెందడం పలువురిని కలిచివేసింది.

**బైక్‌ను ఢీకొన్న లారీ**

**సంతమాగులూరు:** బైక్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నరసరావుపేట రూరల్ మండలం పరిధిలోని లక్ష్మీపురం సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నరసరావుపేట ఆర్టీసీ డిపోలో అద్దె బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్న అన్నెం బ్రహ్మేశ్వరరావు(46) మంగళవారం అర్ధరాత్రి డ్యూటీ దిగి కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునేందుకు బైక్‌పై నరసరావుపేట నుంచి పాత మాగులూరు గ్రామానికి బయలుదేరాడు. లక్ష్మీపురం సమీపంలో వినుకొండ వైపు నుంచి నరసరావుపేట వైపు వెలుతున్న లారీ ముందు వెళుతున్న బస్సును తప్పించ బోయే క్రమంలో ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. దీంతో మోటార్ సైకిల్‌పై ఉన్న బ్రహ్మేశ్వర రావుకు తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్ నుజ్జునుజ్జయింది. బ్రహ్మేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో పాతమాగులూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ని నరసరావుపేట పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

**బైకులు ఢీకొని వ్యక్తి మృతి**

**అద్దంకి:** మద్యం మత్తు, అధిక వేగంతో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో అద్దంకి పట్టణంలోని గరటయ్య కాలనీకి చెందిన బిక్కి అజయ్ అక్కడికక్కడే మృతి చెందారు. నాగులపాడు గ్రామానికి చెందిన చౌదరికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి ఒంటిగంట సమయంలో నాగులపాడు రోడ్డులోని స్మశాన వాటికల వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే ఆ రహదారిపై వెళ్తున్న వ్యక్తులు 108 సమాచారం అందించగా క్షతగాత్రుడు చౌదరిని ఒంగోలు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం అజయ్ మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

**ఆటోను తప్పించబోయి..**

**భట్టిప్రోలు:** ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి బైక్‌ను కారు ఢీకొట్టిన ప్రమాదంలో వృద్ధుడు మృతిచెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామానికి చెందిన సొంటి సుబ్బారావు(65), అదే గ్రామానికి చెందిన సొంటి నాగరాజు అనే యువకుడు కలిసి వెల్లటూరు వైపు ఉదయం సమయంలో వస్తున్నారు. వెల్లటూరు చిన్నరేవు వద్దకు రాగానే తీవ్ర మంచు పడుతుండటంతో ఎదురుగా వస్తున్న కారు ఆటోను తప్పించబోయి బైకును ఢీకొట్టింది. కాగా ఈ ఘటనలో సుబ్బారావు కాలుకు తీవ్రమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న సుబ్బారావు మృతిచెందాడు. ఈ మేరకు మృతుడు సుబ్బారావు భార్య కష్ణకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భట్టిప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**ప్రజాశక్తి- కారంచేడు**

నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా సిఐటియు, ఎస్ఎఫ్ఐ మాజీ విద్యార్థులు , అంగన్‌వాడీ యూనియన్ ,డివైఎఫ్ఐ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని స్వర్ణ గ్రామంలో బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఐక్యతకు ఆటలు సమైక్యతకు బాటలు అనే నినాదంతో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గులు, మ్యూజికల్ చైర్స్,బిందెలో నిమ్మకాయ , యువకులకు దూరంగా నిమ్మకాయ విసరడం లాంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం. వసంతరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కుర్రా రామారావు, ఆశా వర్కర్ యూనియన్ నాయకులు మంగమ్మ, బేబి, సిఐటియు నాయకుడు శంకర్, అంగన్‌వాడీ నాయకులు శ్రీలక్ష్మి, అనిత తదితరులు చేతివృత్తుల సంఘం జిల్లా నాయకులు పి.కొండయ్య , కౌలు రైతు సంఘ నాయకులు ఏడుకొండలు, ద్రాక్షారం శ్రీను, హనుమంతరావు ,సుబ్బారావు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా కోగంటి లవకుమార్

**ప్రజాశక్తి-వేమూరు**



కోగంటి లవకుమార్

వైసిపి బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా వేమూరుకు చెందిన కోగంటి లవకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుంచి లవకుమార్ నియామక పత్రం అందింది. పార్టీ ఆవిర్భావం నుంచి వేమూరు నియోజకవర్గంలో లవకుమార్ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. లవ కుమార్‌కు పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను గుర్తించిన నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు, వైసిపి జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగార్జున సహకారంతో లవకుమార్‌ను వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ వేమురు నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా తన వంతు కషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి కృషి చేసిన వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లవకుమార్‌కు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.



నూతన కమిటీ ఇదే

## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి- సంతమాగులూరు**

సంతమాగులూరు రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రాఘవరావు అధ్యక్షతన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావిరేల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ కరీం, కార్యదర్శిగా బయ్యవరపు శామ్యూల్, ట్రెజరర్‌గా శ్రీలత, మరో ఐదుగురిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ప్రజాశక్తి -బాపట్ల**

బాపట్లలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మను టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి నరేంద్ర వర్మ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పట్టణంలో వివేకానంద కాలనీలో పార్లమెంటు సభ్యులు, ప్యానల్ స్పీకర్ తెన్నేటి కష్ణ ప్రసాద్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎంపీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని ఒకటవ వార్డు బేతని కాలనీలో కుష్టి రోగులు, వృద్ధులకు ఎంపీ దుస్తులు పంపిణీ చేశారు. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధికారి చైర్మన్ సలగల రాజశేఖర్ బాబును టిడిపి నాయకులు, అధికారులు కలిపి పుస్తకాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌ను టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో జనసేన సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**కొల్లూరు :** నూతన సంవత్సరం పురస్కరించుకుని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబును టిడిపి కొల్లూరు మండల అధ్యక్షులు మైనేని మురళీకష్ణ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, తుమాటి శ్యాంబాబు రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆనందబాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొల్లూరు మండల సీనియర్ నాయకులు కోగంటి హరి, క్రాప నీటి సంఘం అధ్యక్షుడు కాసినేని మోహన్‌రావు ,రామకష్ణ, కుటుంబరావు ,నాగరాజు ,ఎడ్ల శ్రీనివాసరావు , తులమాన్, జగన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




బాపట్లలో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు

**భట్టిప్రోలు:** :నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబును ఆయన క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన మాచర్ల నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తోని గుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో నాయకులు ఎడ్ల జేసీలరావు, కంభం సుధీర్ ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బాపట్ల ఎంపీ, పార్లమెంటు ప్యానల్ స్పీకర్ కష్ణ ప్రసాద్‌ను కూడా టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వేమూరు, అమతలూరు, చుండూరు, కొల్లూరు మండలాలకు చెందిన చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి నూతర సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



భట్టిప్రోలులో ఎంపీపీకి శుభాకాంక్షలు చెబుతున్న సిడిపిఒ

**భట్టిప్రోలు** : మండలంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డివి.లలితకమారి, ఎంపిడిఒ వెంకటరమణను పంచాయతీ కార్యదర్శులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఒ జలజ, ఇఒపిఆర్‌డి ఊహరాణి, నాయకుల మల్లేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెబుతున్న భట్టిప్రోలు నాయకులు

**చీరాల :**స్థానిక కొత్తపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కొండయ్య దంపతులు, వారి మరియు తనయుడు గౌరీ అమర్నాథ్ కట్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి అబ్దుల్ మెయిన్, సిఐలు శ్రీనివాసులు, నాగభూషణం, శేషగిరిరావు ఎస్ఐలు, పోలీసు సిబ్బందిపాల్గొన్నారు.

**చెరుకుపల్లి :** చెరుకుపల్లి మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుల్లపల్లిలో వైసిపి రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు డాక్టర్ గణేష్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు పూషడపు కుమారస్వామి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.



బాపట్లలో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్




చీరాలలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య



డాక్టర్ గణేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వైసిపి నాయకులు

### భవన నిర్మాణ రంగ కార్మికుల

# సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

**ప్రజాశక్తి - రేపల్లె**

భవన నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ ధర్మరాజు కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) యూనియన్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలుపై,బిల్డింగ్ వెల్ఫర్ బోర్డును రక్షించుకోవటానికి, పెండింగ్ క్లయమ్స్ విడుదల కోసం భవన నిర్మాణ కార్మికులు పోరాటాలకు సిద్దం కావాలన్నారు. కార్మికుల హక్కులు కోసం రాబోయే కాలంలో నూతన ఉత్సాహంతో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పనిచేయాలన్నారు. 2019 సెప్టెంబర్ నుంచి అని రకాల క్లయమ్స్ అపి వేయటం వల్ల ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటంబాలు రోడ్డున పడ్డాయన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు ఇసుక సమస్యతో ఉపాధి కోల్పోతున్నారు. నూతన సంవత్సరంలోనైనా భవన నిర్మాణ కార్మికులు,ఇతర కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. తొలుత నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును నాయకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షాలు, నాంచారయ్య శంకర్,రాజు,ఉమా తదితరులు పాల్గొన్నారు.




కేక్ కట్ చేస్తున్న నాయకులు



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎరిక్షన్‌బాబు

## ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-పుల్లలచెరువు**

ప్రజాశక్తి-2025 క్యాలెండర్‌ను బుధవారం యర్రగొండపాలెంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆవిష్కరించారు. కార్యక్రమం లో టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, పుల్లలచెరువు సర్పంచ్ బడిపాటి ఓబులు, టిడిపి నాయకులు కాకర్ల కోటయ్య, గజ్వేల్లి భాస్కరరావు, కొలుకులూరి కుమారు, ఏడుకొండలు, అనిల్ కుమార్, మేడికొండ రాధా పాల్గొన్నారు.

## కిరాణా వ్యాపారి నిజాయతీ

### బంగారు ఉంగరం అప్పగింత

**ప్రజాశక్తి-మార్కాపురం**



ఉంగరం అప్పగిస్తున్న దృశ్యం

మార్కాపురం పట్టణంలోని ఆర్టీసి బస్టాండు ఎదురుగా ఉన్న ఎన్ఎస్ కాంప్లెక్స్‌లోని కిరాణ దుకాణ యజమాని మహేష్ తన నిజాయతీని రుజువు చేసుకున్నాడు. అక్కడి దుకాణంలో నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసేందుకు ఆర్అండ్‌బి రిటైర్డ్ సూపరింటెండెంట్ పులూకూరి జయరావు నాలుగు రోజుల క్రితం వచ్చారు. ఆ సమయంలో తన చేతికి ఉన్న బంగారు ఉంగరాన్ని పొరపాటును షాపులో జారవిడుచుకున్నాడు. జయరావు ఇంటికి వెళ్లి తన ఉంగరం పోయిన విషయాన్ని గమనించాడు. షాపు వద్దకు వెళ్లి యజమానికి మహేష్‌కు ఉంగరం పోగొట్టుకున్న విషయాన్ని చెప్పారు. యజమాని మహేష్ నాలుగు రోజుల తరువాత షాపులోని వస్తువులను సర్దుతున్న తరుణంలో ఉంగరం కనిపించింది. వస్తువు పోగొట్టుకున్న జయరావుకు కబురు పంపాడు. బుధవారం ఉంగరాన్ని అందించి మహేష్ నిజాయితీని చాటుకున్నారు. ఆయన నిజాయితీని పలువురు కొనియాడారు.

## బ్యాంకు ఉద్యోగాలకు ఎంపిక

**ప్రజాశక్తి-మార్కాపురం**

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబిపిఎస్) (ఐబిపిఎస్) బుధవారం విడుదల చేసి ఫలితాల్లో మార్కాపురం పట్టణంలోని 'రామానుజన్ అకాడమి ఆప్ కాపిటీటివ్ ఎగ్జామ్స్ (రేస్) కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన షేక్ యూనస్ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో స్కేల్-1 ఆఫీసర్ (పి.ఓ)గా, షేక్ సోహైల్ అహ్మద్ కూడా అదే బ్యాంకులో క్లర్క్‌గా ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆ కోచింగ్ సెంటర్ గౌరవ సలహాదారులు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, సంస్థ డైరెక్టర్ బత్తుల లక్ష్మీనారాయణ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో రేస్ అధ్యాపకులు నాగేశ్వరరావు, సుబ్బయ్య, నర్సయ్య, సత్యనారాయణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ చెర్లోపల్లిలో 'పొలం పిలుస్తోంది'

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

మండలంలోని ఎగువ చెర్లోపల్లి, చిలకచర్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన మొక్కజొన్న పంటను సందర్శించారు. మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు, కాండం తొలుచు పురుగు సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఈవో చైతన్య కుమార్, విఎస్ఎ షేడ్రాక్ బాబు, రైతులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

**- కొత్త సంవత్సరానికి ప్రజల ఘన స్వాగతం**

**- ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద పండుగ వాతావరణం**



నూతన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట



దామచర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు



కేక్ తినిపించుకుంటున్న జనార్ధన్, సుజాత

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. 2025 కొత్త సంవత్సరానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. బుధవారం అర్ధరాత్రి నుంచి బాణసంచా వెలుగులు, విద్యుత్ దీపాల అలంకరణలు, డిజె మోతలు మారుమోగాయి. ప్రజలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రజాప్రతినిధుల ఇళ్ళు, అధికారుల కార్యాలయాల వద్ద సందడి నెలకొంది.

### ఎంపి మాగుంట కార్యాలయంలో...

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కార్యాలయంలో కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కేకును కోసి పంపిణీ చేశారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ ఛైర్మన్ అయినాబత్తిని ఘనశ్యామ్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ బెల్లం సత్యనారాయణ, తాతా ప్రసాద్, కుప్పా రంగసాయి, శ్రీ సరస్వతి విద్యా సంస్థల ఛైర్మన్ ఏవి రమణారెడ్డి, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండే శ్రీనివాసులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, నాదెండ్ల సుధాకర్, తెలుగుదేశం, జనసేన. బిజెపి నాయకులు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

### టిడిపి జిల్లా కార్యాలయంలో...

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరిపారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కేకును కోసి టిడిపి నేతలకు తినిపించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకి జిల్లా వ్యాప్తంగా కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే దామచర్లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందించారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెప్పిన వారిలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త కంది రవిశంకర్, టిడిపి సీనియర్ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, మేడికొండ మోహనరావు, రాచగర్ల వెంకట్రావు, శాసనాల వీరబ్రహ్మ, ముత్తన శ్రీనివాసులు, వై.శశికాంత్ భూషణ్, టివి శ్రీరామ్మూర్తి, నగర అధ్యక్ష, కార్యదర్శులు కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, బండారు మదన్, చుండి శ్యామ్, బోడపాటి వెంకట్, నండూరి చంద్ర, 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, మహిళా నాయకురాళ్ళు పెద్దిశెట్టి వరలక్ష్మి, నిడమానూరి పావని, రావుల పద్మజ, ఆర్ల వెంకటరత్నం. షేక్ అజిమున్నీసా, కార్పొరేటర్లు దాచర్ల వెంకట రమణయ్య ఉన్నారు. ఎమ్మెల్యే దామచర్లను కలసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్ ప్రభాకర్, రామచంద్రరావు, సురేంద్ర, సిబ్బంది, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.లక్ష్మా నాయక్, డిఆర్‌డిఏ పీడీ టి.రవికుమార్, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, బిసి కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వరరావు ఉన్నారు.

**ఒంగోలు సబర్బన్:** నగర పాలక సంస్థ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మేయర్ గంగాడ సుజాత ఛాంబర్‌లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నూతన సంవత్సర కేకును కట్ చేశారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ కే.వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు దాచర్ల వెంకట రమణయ్య , చింతపల్లి గోపి, రవితేజ పాల్గొన్నారు.

కమిషనర్ వెంకటేశ్వరరావు ఛాంబర్ లో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, పలువురు కార్పొరేటర్లు, పలు సంఘాల ప్రతినిధులు కమిషనర్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

**యర్రగొండపాలెం:** యర్రగొండపాలెం పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఉదయం నుంచే తన క్యాంపు గృహం వద్ద బుధవారం అందుబాటులో ఉన్నారు. ఐదు మండలాలకు చెందిన వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చి తాటిపర్తి చంద్రశేఖర్‌కు శాలువలు, పూలమాలలు, నోట్ పుస్తకాలతో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

### టిడిపి కార్యాలయంలో..


యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రజలకు అందుబాటులో ఉన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**మార్కాపురం:** మార్కాపురం పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం అట్టహాసంగా జరిగాయి. పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో గల ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇంటి వద్ద ఎమ్మెల్యే కందులకు శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ శాఖల ఉన్నతాధికారులు బారులు తీరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కందులను సత్కరించారు. ఎమ్మెల్యే కందుల ముందుగా ఓ ప్రకటన చేశారు. పూల దండలు, శాలువాలు, పూల బొకేల బదులుగా పుస్తకాలు, పెన్నులు వంటివి తీసుకువస్తే పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆయన విజ్ఞప్తిని అధికారులు స్వీకరించారు. పెద్ద ఎత్తున నోట్ పుస్తకాలు, పెన్నులు, విద్యార్థుల చదువులకు అవసరమైన సామగ్రిని ఎమ్మెల్యే కందులకు అందజేశారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మార్కాపురం పట్టణం, మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల నుంచి అధికారులతో పాటు టిడిపి, జనసేన, బిజెపి నేతలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయంలోనూ నూతన సంవత్సర వేడుకలు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగాయి. ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాశీనాథ్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు అధ్యక్షతన బుధవారం భారీ స్థాయిలో జరిగింది. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని వైసిపి కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకల్లో వైసిపి ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మార్కాపురం ప్రాంతంలో కనీవిని ఎరుగని రీతిలో లారీలో 500 కిలోల బరువుతో తయారు చేసిన కేక్‌ను చెవిరెడ్డి భాస్కరరెడ్డి, అన్నా వెంకటరాంబాబు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిలు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో చెవిరెడ్డి, అన్నా, జంకెలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడారు. అన్ని వర్గాలను, అన్ని మతాలను మోసం చేయగలిగిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం మోసం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల ఓట్లతో నెగ్గినది కాదన్నారు. ఈవిఎం ప్రభుత్వం అని చమత్కరించారు. అందుకే ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలన్నీ ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్థానిక సిపిఎం కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు బుధవారం జరిగాయి. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. వేడుకల్లో సిపిఎం పట్టణ కార్యదర్శి డికెఎం రఫి, మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



మార్కాపురంలో కాశీనాథ్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే కందుల



చెవిరెడ్డి, అన్నాను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు



## ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి మెడికల్ క్యాలెండర్-2025ను ఒంగోలులోని ఉపాస్ హాస్పిటల్స్ డైరెక్టర్లు, వైద్యులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతిచౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్, వైద్యులు చివుకుల శ్రీధర్, పోకూరి శ్రీనివాస్, గోనుగుంట్ల శ్రీనివాస్, సువర్ణరాజు, పవన్‌కుమార్, సిరి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

దోర్నాల మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ సమావేశాన్ని స్థానిక అమ్మవారి శాల దేవస్థానంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్షుడిగా పబ్బతి సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్‌గా సంకా ప్రసన్న, సెక్రటరీగా వెచ్చ రఘు, జనరల్ సెక్రటరీగా గుంట్ల చలపతిరావు, ట్రెజరీగా పెరుమాళ్ళ రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను జిల్లా ఆర్యవైశ్య ఆర్గనైజర్ సెక్రెటరీ మువ్వల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ ఉగ్రనరసింహారెడ్డి

## ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - హనుమంతునిపాడు**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెలుగుదేశం నాయకులు అమరావతి గ్రాండ్‌లో ప్రజాశక్తి క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు ముప్వా రంగసాయి యాదవ్, చీకటి వెంకట సుబ్బయ్య, మల్లెల వెంకటరెడ్డి, పెంచికల రామకృష్ణ పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**పామూరు:** ప్రజాశక్తి క్యాలెండర్ 2025ను మహాలక్ష్మి మిల్క్ డైరీ, టిడిపి కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసులు, ఎంపిటిసి బొల్లా నరసింహారావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పాపారావు

**దర్శి :** మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుకు తన స్వగృహంలో బుధవారం పలువురు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం నాయకులు, ఆయన అభిమానులు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాలు, బుకేలు ఇచ్చి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐదు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

**కొనకనమిట్ల :** ప్రజాశక్తి క్యాలెండర్‌ను మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. సాంప్రదాయాలకు విహనంగా అన్ని హంగులతో ఆకర్ష నీయంగా తీసుకురావటం అభినందనీయమని అన్నారు. ప్రజాశక్తి పత్రిక నిత్యం ప్రజల పక్షం వహిస్తూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకు వస్తుందని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# మంచి నాయకుడిని కోల్పోయాం

### పొదిలి ఏఎంసి మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య మృతికి ఎమ్మెల్యే కందుల సంతాపం

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

మంచి నాయకున్ని కోల్పోయామని, రామలింగయ్య అకాల మరణం తెలుగుదేశంకు తీరనిలోటని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. పొదిలి మాజీ ఏఎంసి చైర్మన్ చప్పిడి రామలింగయ్య గుండె పోటుతో మంగళవారం రాత్రి పొదిలిలోని ఆయన నివాసంలో మృతి చెందిన విషయం విదితమే. బుధవారం ఆయన స్వగృహంలో చప్పిడి రామలింగయ్య మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామలింగన్న పార్టీకి విధేయుడుగా ఉంటూ వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారని గుర్తు చేశారు. పార్టీకి మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు. అలాంటి నాయకుడు అకాల మరణం చెందటం బాధాకరమని కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుదని భరోసా ఇచ్చారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. రామలింగన్న చినమనగుండం గ్రామ


రామలింగయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

సర్పంచిగా, కొనకనమిట్ల మండల టిడిపి అధ్యక్షునిగా, పొదిలి ఏఎంసి చైర్మన్‌గా చిన్నారికట్ల సింగల్ విండో అధ్యక్షులుగా పదవులు చేపట్టి ఆదర్శవంతంగా ప్రజల కోసమే పని చేశారని గుర్తు చేశారు. గత 35ఏళ్లుగా తెలుగుదేశంకు ఎంతో కష్టపడి పని చేశారని, అటువంటి వ్యక్తి లేకపోవటం పార్టీకి తీరనిలోటని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రమేష్, మాజీ కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వరికూటి వెంకటరామిరెడ్డి, కనకం నరసింహారావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మాజీ సర్పంచులు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, కోనంకి సాల్మన్, ఈర్ల బాలవెంకటేశ్వర్లు, పొదిలి వెంకటేశ్వర్లు, పందిటి కళావతి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఏరుబాటి వెంకటనారాయణ, పరిటాల సుబ్బయ్య, పి తిమోతి, ఇజ్రాయిల్, చెన్నకేశవులు, ముప్వా కాటమరాజు, పి సంతోష్, మాలపాటి వెంకటరెడ్డి, విఆర్ఓ కిలారి సుబ్బారావు, రిటైర్డ్ విఆర్ఓ అన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, టిడిపి పొదిలి మండల కన్వీనర్ మీగడ ఓబుల్‌రెడ్డి, పలువురు నాయకులు, అధికారులు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, విఓఏలు పాల్గొని నివాళులర్పించారు.

# పెన్షన్‌దారులతో ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాశక్తి-దర్శి**

ఆచార్య ఎన్‌జిరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన పెన్షన్ దారులకు ఆత్మీయ సమ్మేళన సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపాల్, సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ పి సంధ్యారాణి మాట్లాడుతూ దర్శి వ్యవసాయ పరిశోధన స్థానంలో పని చేసి పదవీ విరమణ పొందిన పెన్షన్ దారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం సంద ర్భంగా అందరూ ఒకటిగా కలిసి వ్యవసాయ పరిశోధన స్థానంలో జరుగుతున్న ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో సంవత్సరాల తరబడి పని చేసి వ్యవ సాయ పరిశోధన



పదవి విరమణ చేసి పింఛన్ పొందుతున్న వారితో శాస్త్రవేత్తలు

స్థానాన్ని అభివృద్ధి దిశలో తీసుకొచ్చిన పెన్షన్ దారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొంది న పెన్షన్‌దారులందరూ 3గేళ్ళ కష్టపడి దర్శి వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని అభివృద్ధి పదంలో నడిపారని, పెన్షన్ దారులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆల్ యూనివర్సిటీ టైంస్కేల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు మాట్లాడు తూ ఈ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సంవత్సరాలు క్యాజువల్ లేబర్ గాను, టైం స్కేల్ ఎంప్లాయిస్ ఉద్యోగ కార్మికుడిగా 36 సంవత్సరములు పని చేశానని, ఈ వ్యవసాయ పరిశోధన స్థానం తనకు ఎంతో ఉపాధి కల్పించిందన్నారు. టైంస్కేల్ ఎంప్లాయ్‌గా పని చేస్తూ ఉద్యమాల ద్వారా హక్కులను సాధించు కోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం సిబ్బంది హరిత, ఏడుకొండలరాజు, పద్మ, పెన్షన్ దారులు రమణ, బి పుల్లయ్య, పి నాగిరెడ్డి, వి వెంకటనరసమ్మ, బి పుల్లమ్మ, బి ఈశ్వరమ్మ, కె నర్సమ్మ, కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ


యుటిఎఫ్ డైరీ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు హనీఫ్

**ప్రజాశక్తి - పామూరు**

నూతన సంవత్సరం సందర్భంగా యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని సిపిఎం రాష్ట్ర నాయకులు సయ్యద్ హనీఫ్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరణ చేశారు. స్థానిక సుందరయ్య భవనంలో యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

**తాళ్ళూరు :** ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు తన కార్యాలయంలో జడ్‌పిటిసి మార వెంకటరెడ్డితో కలిసి యుటిఎఫ్ క్యాలెండర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్లను యుటిఎఫ్ తయారు చేసిన దానికి అభినందించారు. కార్యక్రమంలో ఎంఇఓలు జి సుబ్బయ్య, ఎల్ సుధాకర్, యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సురేష్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**దర్శి :** సిఐటియు 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ తెలుగుదేశం ఆఫీసు వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. సిఐటియు సంఘం దేశ వ్యాప్తంగా ఉందని, కార్మిక, ఉద్యోగుల పక్షాన పోరాడుతుందని, వారి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆకాంక్షించారు. ప్రజలంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అప్పుడే ఈదేశం అత్యున్నతంగా ఎదుగుతుందని అన్నారు. కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, కర్షక, శ్రామికులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవరంగారావు, సిఐటియు దర్శి అధ్యక్షులు షేక్ కాలేభాషా, కార్యదర్శి ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు, చిట్ల ఆదినారాయణ, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు పాల్గొన్నారు.


పుస్తకాలు పెన్నులు ఇస్తున్న టిడిపి నాయకులు

# పెన్నులు, పుస్తకాలు పంపిణీ

**ప్రజాశక్తి-తాళ్ళూరు**

టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్‌లకు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిసి, ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షేక్ కాలేషావలి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, క్లస్టర్ ఇన్‌చార్జి రాచకొండ వెంకటరావు, కొర్రపాటి సర్పంచ్ శ్రీదేవి, రామయ్య, కొత్తపాలెం సీనియర్ నాయకులు కైపు రామకోటిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కైపు నాగార్జునరెడ్డి, మాధవరం టిడిపి యువ నాయకులు నుసుం ఆదినారాయణరెడ్డి, మహిళా సమైక్యత మండల అధ్యక్షులు మారాబత్తుల సుజాత పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహించేందుకే 'విద్యోన్నతి'

## ట్రస్ట్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ



**ప్రజాశక్తి - పంగులూరు**

పదో తరగతి పాసైన తర్వాత తెలివైన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకుండాదనే ఉద్దేశంతో విద్యోన్నతి ట్రస్ట్ పనిచేస్తున్నట్లు ట్రస్ట్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ తెలిపారు. పంగులూరులో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలివైన విద్యార్థులకు ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలో చదువు ఆగిపోకూడదని మంచి ఆశయంతో 2022లో విద్యోన్నతి ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రస్ట్ ద్వారా గత మూడు సంవత్సరాలుగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పంగులూరు, ఇంకొల్లు, అద్దంకి, మండలాల్లోని 25 ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఒకే రోజు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిజిక్స్, మ్యాథ్స్, కెమిస్ట్రీ, జీవశాస్త్రం, బయాలజీ, తెలుగు, ఇంగ్లీషు, కరెంట్ అఫైర్స్‌లో 60 ఆబ్జెక్టివ్ బిట్స్‌తో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మూడు మండలాల్లో అత్యధిక మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులను గుర్తించి వారికి ఇంటర్ ఫస్టియర్, సెకండియర్లలో ఏడాదికి రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 5న ఉదయం 10 గంటలకు పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంకొల్లు బాలుర ఉన్నత పాఠశాల, అద్దంకి బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యేందుకు పంగులూరు మండలం నుంచి 103 మంది తమ పేర్లను ఎంట్రీ చేయించుకున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9:30 గంటల కల్లా పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని ఆయన తెలిపారు.



నిలిచిన ట్రాఫిక్

## మరమ్మతులకు గురైన రైల్వేగేటు

### ట్రాఫిక్‌కు అంతరాయం

**ప్రజాశక్తి-భట్టిప్రోలు**

సాంకేతిక లోపం కారణంగా భట్టిప్రోలులోని రైల్వే గేటు మొరాయించింది. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం 9 సమయంలో గుంటూరు నుంచి రేపల్లెకు రైలు వెళ్లే సమయంలో గేటు మూసివేశారు. ఆ తర్వాత గేటు తెరిచేందుకు గేట్ మ్యాన్ ప్రత్నించాడు. ఎంతకీ అది పనిచేయలేదు. దీంతో రహదారికి ఇరువైపుల వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచి పోయాయి. గేటు చివర ఉన్న లాకు మూసుకుపోవడంతో గేటు తెలుసుకొనలేదని గ్రహించి గేట్ మ్యాన్ మరో తాళంతో గేటు చివర ఉన్న లాకులను సరి చేశారు. గంటసేపటి తరువత గేటు పనిచేయడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే రేపల్లె నుంచి తెనాలికి వెళ్లేందు రైలు రావడంతో గేటు మూసివేశారు. ఆగేటు మళ్లీ అరగంట సేపు పనిచేయలేదు. ఈ గేటు గత ఏడాది నుంచి నిత్యం సాంకేతిక లోపంతో పనిచేయక పోవడంతో గంటల తరబడి రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైల్వే గేటుకు మరమ్మతులు చేయించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రయాణికులు తదితరులు కోరుతున్నారు.

# శనగ పంట పరిశీలన

**ప్రజాశక్తి - పంగులూరు**

మండల పరిధిలోని చందలూరు, నూజిలపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ సుబ్బారెడ్డి రైతులతో కలిసి శనగ పంటను పరిశీలించారు. శనగ పంటకు అక్కడక్కడ ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగులు సోకినట్లు తెలిపారు. దాని నివారణకు భావిస్టియన్ 2.5 గ్రాములు లీటర్ నీటిలో కలిపి తెగులు ఉన్నచోట పిచ్చికారి చేయాలన్నారు. అనంతరం ఎఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ శనగ పంట సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా కార్బనిజం 2.5 గ్రాముల మందును కేజీ విత్తనాలను శుద్ధి చేయాలన్నారు. విత్తన శుద్ధి చేయడం ద్వారా భూమిలో ఉన్న వ్యాధికారక సిలింద్రాలను నశింప చేయవచ్చని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా పంటల సాగు చేయడం వల్ల ఎరువులు, పురుగు మందుల ఖర్చు తగ్గించుకోవచ్చునని తెలిపారు. వ్యాధి రహిత విత్తనాలను విత్తుకోవాలన్నారు., ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు విత్తరాతని తెలిపారు. జొన్నతో ఆరు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చందలూరు సర్పంచి పెంట్యాల కష్టారావు, గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి- భట్టిప్రోలు**

యుటిఎఫ్ నూతన క్యాలెండర్, డైరీని స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఒ. నీలం దేవరాజ్ బుధవారం ఆవిష్కరించారు. స్థానిక టిఎం. రావు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామకోటేశ్వరరావు యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఇఒ దేవరాజ్

# 5న విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష

**ప్రజాశక్తి- ఇంకొల్లు**

2025లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న ఇంకొల్లు, పంగులూరు, అద్దంకి మండలాల్లోని ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. స్థానిక యుటిఎఫ్ భవనంలో విశ్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులతో కలిసి ఫౌండేషన్ సభ్యులు ధూళిపాల వీరనారాయణ, బోడెంపూడి జయశంకర్ రీక్షకు సంబ ంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆబ్జెక్టివ్ టైప్‌లో నిర్వహిస్తున్న పరీక్షల్లో అన్ని సబ్జెక్టులపై ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. ప్రతి మండలం నుంచి అధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదివేందుకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.10,000 చొప్పున రెండు సంవత్సరాలకు రు.20,000 అందజేయనున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధూళిపాళ వీరనారాయణ, బోడెంపూడి జయశంకర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి కరి కమలేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల కార్యదర్శి వై.కష్ణమూర్తి, మండల కోశాధికారి తుమాటి ఆంజనేయులు, వై.గోపాలరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి కె.మస్తాన్‌వలి, యుటిఎఫ్ జిల్లా నాయకుడు యు.చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రస్టు ప్రతినిధులు

## కుల గణనపై సామాజిక తనిఖీ

**ప్రజాశక్తి- సంతమాగులూరు**

జనవరి 1 నుంచి 7 వరకూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో షెడ్యూల్ కులాల కుల గణన సర్వేపై జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలు మేరకు సామాజిక తనిఖీ నిర్వహించి, అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు తహశీల్దారు కె.రవిబాబు తెలిపారు. అనంతరం కులగణన వివరాలను గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామన్నారు. కులగణనపై అభ్యంతరాలను ఈనెల 11 వరకూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. కుల గణనపై వచ్చిన అభ్యంతరాలు మరియు గ్రీవెన్స్ మూడు దశల్లో తనిఖీలు ఉంటాయన్నారు. పేరు, ఆధార్ నెంబర్, పుట్టిన తేదీ, వయస్సు, ఉప కులం, మరుగుదొడ్డి, తాగునీటి సౌకర్యాలు, విద్యార్హత, వత్తి, వ్యవసాయం తదిర వివరాలను సచివాలయాల్లో ప్రదర్శిస్తామని తహశీల్దారు తెలిపారు. పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి వివరాలను భద్రపరుస్తామన్నారు. వివరాలలోని ఖచ్చితత్వాన్ని పెంపొందించేందుకు సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో 50 మంది వివరాలను తనిఖీ చేస్తారన్నారు. సామాజిక తనిఖీ విధానాన్ని కలెక్టర్, ఆర్‌డిఒ, ప్రత్యేకాధికారులు పర్యవేక్షిస్తారని తహశీల్దారు తెలిపారు.

## నూతన బస్సు సర్వీసు ప్రారంభం

**ప్రజాశక్తి - ఇంకొల్లు**

ఇంకొల్లు నుంచి గుంటూరుకు నూతన బస్సు సర్వీస్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ విషయాన్ని గుంటూరు రీజినల్ మేనేజర్ రవికాంత్ తెలిపారు. ప్రయాణికుల సంఘం మండల అధ్యక్షుడు అన్నం బొట్ల మోహనకష్ణ తెలియజేశారు. ఈ బస్సు ఉదయం 6.15 గంటలకు బయలు దేరి 8.00 గంటలకు ఇంకొల్లు చేరుతుందన్నారు. ఇంకొల్లులో ఉదయం 8.15 గంటలకు బయలు దేరి 9:30 గంటలకు గుంటూరుకు చేరుతుందన్నారు. అదేవిధంగా సాయంత్రం 3 గంటలకు గుంటూరులో బయలు దేరి 4.45 గంటలకు ఇంకొల్లు చేరుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు ఇంకొల్లులో బయలు దేరి 6.45 గంటలకు గుంటూరుకు చేరుతుందని తెలిపారు. ఈపాటికే ఉదయం 6:30 గంటలకు ఇంకొల్లు నుంచి గుంటూరుకు బస్సు సౌకర్యం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు అదనపు సర్వీసు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. నూతన బస్సు సౌకర్యం కల్పించిన గుంటూరు -1 డిపో మేనేజర్ రామకష్ణ, అసిస్టెంట్ మేనేజర్ నరసింహారావుకు ఈ సందర్భంగా మోహనకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.



ఎడ్ల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

## ఉత్సాహంగా ఎడ్ల పందేలు

**ప్రజాశక్తి - చీరాల**

తెలుగు పండుగలు, సాంప్రదాయాలను కాపాడుకోవాలని చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా మండల పరిధిలోని బోయినవారిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి పోలు రాధా ఎడ్ల పందేలను ఎమ్మెల్యే కొండయ్య, బాల కొండమ్మ దంపతులు, వారి తనయుడు గౌరి అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న ఆధునిక సమాజంలో భావితరాల యువత తెలుగు పండుగలు సంప్రదాయాలు తెలియని పరిస్థితి పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు పండుగ సాంప్రదాయం గురించి తమ పిల్లలకు వివరించాలన్నారు. తొలుత ఎమ్మెల్యే కొండయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమ కమిటీ ప్రతినిధులు కేశవులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఐద్వా క్యాలెండర్ ఆవిష్కరణ



ఐద్వా క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యులు స్నేహప్రియ, దీప్తి

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) 2025 క్యాలెండర్‌ను ఆస్టర్ రమేష్ నల్లూరి సూపర్ స్పెషాలిటీ సర్వీసెస్ వైద్యులు డాక్టర్ జి.స్నేహప్రియ, డాక్టర్ దీప్తి నల్లూరి ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను ఆకర్షణీయంగా రూపొందించిన ఐద్వా నాయకులను వారు అభినందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా నాయకులు ఎస్‌కె నాగూర్, జి. ఆదిలక్ష్మి, ఎన్.మాలతి, బి. రాజలక్ష్మి, కె. రాజేశ్వరి ,బి.పెద్ద గోవిందమ్మ, ఎస్‌డి అమీరున్నీసా పాల్గొన్నారు.

### సబ్‌రిజిస్టార్ కార్యాలయంలో

# 160వ వార్షికోత్సవ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న సబ్‌రిజిస్టార్ జగన్‌మోహన్‌కుమార్

**ప్రజాశక్తి-బాపట్ల**

తరతరాల ఘన చరిత్ర బాపట్లలో పెద్ద నగరాలలో లేని ప్రభుత్వ కార్యాలయాలు ఆనాడే ఇక్కడ ఉండేవని సబ్‌రిజిస్టార్ ఎస్. జగన్‌మోహన్‌కుమార్ చెప్పారు. బుధవారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రారు కార్యాలయం 160వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సబ్‌రిజిస్ట్రార్ మాట్లాడుతూ1865 జనవరి 1న బాపట్లలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారం భమైందన్నారు. ఈ కార్యాలయంలో పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు బాపట్ల పట్టణానికి బహుళ ప్రాచుర్యం కల్పించారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి. సాయిబాబు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బాపట్ల జిల్లాగా ఏర్పడడంతో ఆ స్థాయిలో ఈ ప్రాంత ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలందిస్తోందన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం దగ్గుబాటి సురేష్, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

# 5, 6 తేదీల్లో ఏకసభ్య కమిషన్ రాక

- సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్
- ఏర్పాట్లు చేయాలని అధికారులకు డిఆర్ఒ ఆదేశం



మాట్లాడుతున్న డిఆర్ఒ

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై అభిప్రాయ సేకరణ కోసం విశ్రాంత ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఈనెల 5, 6 తేదీలలో జిల్లాలో పర్యటించనుందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.లక్ష్మా నాయక్ తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం దష్టి సారించింది. కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా ఆదేశాల మేరకు డిఆర్ఒ బి.చినఓబులేసు అధ్యక్షతన బుధవారం ప్రకాశం భవనంలో జరిగిన సమావేశంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి మాట్లాడుతూ రాజీవ్ రంజన్ మిశ్రా ఈ నెల 5న మధ్యాహ్నం 12 గంటలకు ఒంగోలుకు చేరుకుంటారని, అనంతరం ఎస్‌సి కాలనీలలో పర్యటిస్తారని పేర్కొన్నారు. మరుసటి రోజు ఆరో తేదీన ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో ఉదయం 10 గంటలకు జిల్లా అధికారులతో రాజీవ్ రంజన్ మిశ్రా సమీక్షిస్తారని, అనంతరం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దళిత ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాలు, ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సమన్వయ సమావేశంలో శాఖలపరంగా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఉన్నతాధికారులకు డిఆర్ఒ దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని దళిత ఉద్యోగుల వివరాలను ఉప కులాలతో సహా గురువారం సాయంత్రం లోగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారికి సమర్పించాలని డిఆర్ఒ ఆదేశించారు. రాజీవ్ రంజన్ మిశ్రా పర్యటనకు సంబంధించిన బందోబస్తు, వసతితో పాటు వినతుల స్వీకరణకు సంబంధించిన ఏర్పాట్లపై ఇప్పటి నుంచే దష్టి పెట్టాలన్నారు. రాజీవ్ రంజన్ మిశ్రా పర్యటనకు సంబంధించి గ్రామాలలో దండోరా వేయించి ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను డిఆర్ఒ ఆదేశించారు. జిల్లాలోని షెడ్యూల్ కులాల ప్రజలు, ఉద్యోగులు, కుల సంఘాల నాయకులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో డిఆర్‌డిఏ పీడీ టి.రవికుమార్, ఉప రవాణా కమిషనర్ ఆర్.సుశీల, జిల్లా మత్స్య శాఖ అధికారి ఏ.చంద్రశేఖర్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి వై.గోపిచంద్, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈఈ తాగొచ్చి.. వేధిస్తున్నారు..

### వేధింపులు తాళలేక

### కార్యాలయ ఉద్యోగుల ధర్నా



ధర్నా చేస్తున్న ఉద్యోగులు

**ప్రజాశక్తి-బేస్తవారిపేట**

మండలంలోని చింతలపాలెం గ్రామ సమీపంలోని వెలిగొండ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో ఈఈ మద్యం తాగి వచ్చి.. కార్యాలయంలోని ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు బుధవారం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రతిరోజూ మద్యం సేవించి వచ్చిన ఈఈ కార్యాలయ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. జీతాల బిల్లులు, ఇతర అలవెన్స్‌ల బిల్లులు చేసేందుకు తమ వద్ద డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. కార్యాలయానికి సంబంధించిన స్టేషనరీ కొనుగోలు కూడా చెల్లించకుండా తమతోనే కొనుగోలు చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రతి విషయంలోనూ ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నా ఇన్ని రోజులు బరాయించినట్లు వాపోయారు. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక చివరకు గత్యంతరం లేక ధర్నాకు దిగుతున్నామని తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి ఈఈ పట్ల విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ఉన్నత విద్యనభ్యసించి

# ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..

### కలెక్టర్ జె.వెంకటమురళి



గురుకుల విద్యార్థులతో కలెక్టర్ జె.వెంకటమురళి

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ నూతనసంవత్సర వేడుకలు విద్యార్థులతో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని మనసుకు ఆహ్లాదకరంగా ఉందని ఆయన అన్నారు. చిన్న పిల్లల మధ్య చిరునవ్వుల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడంచాలా సంతోషంగా ఉందన్నారు. ఆహ్లాదకరమైన సాయంత్రం మనసుకు ఉల్లాసం కలిగిస్తుందని ఆయన సందర్భంగా పిల్లలకు తెలియజేశారు.విద్య అనేది మనసులో సమాజంలో చీకటిని ప్రారదోలి కుటుంబాలను అభివద్ధి వైపు నడిపిస్తుందని ఆయన అన్నారు. చదువు లేని వారు పేదరికం, అనే ఇబ్బందులు, ఇతర విషయాల్లో ప్రాధాన్యత లేకపోవడం వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులు జీవితం పట్ల లక్ష్యంతో సాధించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నతమైన వ్యక్తులుగా తయారు కావాలని ఆయన అన్నారు. చిన్నప్పటినుండి చదువు పట్ల పోటీ తత్వం అలవ ర్చుకోవాలని ఆయన అన్నారు. తాను ఒక 100 కుటుంబాలు ఉన్న చిన్న గ్రామంలో పెరిగానని 8వ తరగతి నుండి కూడా ఫస్ట్ ర్యాంక్ సాధించడం తనకు అరుదైన గౌరవం ఇచ్చిందని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. తాను చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలల్లో కాలేజీల్లో చదువుకున్నారని తమ మొదటి ఉద్యోగం సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రారంభించానని ఆయన చెప్పారు. పోలీస్ శాఖ ద్వారా రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నానని ఆయన చెప్పారు. అనంతరం 2009 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్ గా ఫస్ట్ ర్యాంక్ సాధించానని ఆయన సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను నేర్పిన గురువు ఏసురత్నంను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే తల్లిదండ్రులు కూడా ప్రోత్సాహం అందించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తన యొక్క జీవితాన్ని విద్యార్థులకు తెలియజేస్తే నలుగురికి ప్రేరణ కల్పిస్తే నా లక్ష్యం నెరవేరుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఒంటరిగా ఉన్నామని భావన ఉండకూడదన్నారు. విద్యార్థులు అందరికీ మేమున్నామని భరోసా ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన అన్నారు. మీ కుటుంబాలకు ఆర్థికంగా సామాజికంగా విద్య మాత్రమే తోడ్పడు తుందని క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన అన్నారు. చదువుకోవడం ఆడుకోవడం పాడుకోవడం ఆరోగ్యంగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా ఏకాగ్రతతో చదువుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గహాల్లో మరుగుదొడ్లు, త్రాగునీటికి, వసతి గహాల మరమ్మత్తులకు ప్రభుత్వం నుండి 3కోట్ల రూపాయల నిధులు మంజూరు ఆయ్యాయని ఆయన అన్నారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖమరియు గిరిజన సంక్షేమ శాఖ వసతి గహాల అభివద్ధి కోసంమరో 2 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. వసతి గహాల్లో ఆకతాయిలు రాకుండా ఆడపిల్లలకు రక్షణ కల్పించడానికి 88 సంక్షేమ హాస్టల్లో 565 నిఘా కెమెరా లను జిల్లా నిధులతో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వసతి గహాల్లో విద్యార్థులకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు, రగ్గులు, షూస్ జిల్లా నిధులతో పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుపోతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆయన సతీమణి నాగలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలల విద్యార్థుల తో కలిసి జిల్లా కలెక్టర్ దంపతులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కె. సుభాషిణి, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, గురుకులబాలికల పాఠశాల ప్రిన్సిపల్ భవానీ దేవి, తహసిల్దార్ షాలీమా పాల్గొన్నారు.

### గురుకులాల డిసిఒగా జయ



జయ

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

సాంఘిక సంక్షేమ గురుకులాల ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్‌గా దుడ్డు జయను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర స్థాయిలో సీనియర్ గ్రేడ్ 1 ప్రిన్సిపల్ గా ఉన్న ఆమె ప్రస్తుతం ఇన్ ఛార్జ్ డిసిఒగా పనిచేస్తున్నారు. ఆమెను రెగ్యులర్‌గా కొనసాగిస్తూ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల రాష్ట్ర కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు.